క్లుప్తంగా

27న బార్ అసోసియేషన్ ఎన్నికలు

నంద్యాల(వ్యవసాయం): న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఎన్నికలను ఈనెల 27వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కమిటీ సభ్యులు రామకృష్ణయ్య, చిన్న సుధాంశరెడ్డి, రఘుప్రకాష్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బార్ అసోసియేషన్‌లో 400 మంది న్యాయవాదులు నమోదు చేయించుకున్నారన్నారు. అధ్యక్ష, ఉపాధ్యక్షులతో పాటు సభ్యులను ఎన్నుకోవడానికి ఈనెల 24వ తేదీన నామినేషన్ ప్రక్రియ నిర్వహిస్తామని చెప్పారు. అదే రోజు పరిశీలన, 25వ తేదీన ఉపసంహరణ, తుది జాబితాను విడుదల చేస్తామన్నారు. 27న ఉదయం 9గంటల నుంచి 2గంటల వరకు పోలింగ్ ప్రక్రియ, మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు, విజేతల ప్రకటన ఉంటుందని వివరించారు.

గుండెపోటుతో వీఆర్‌ఏ మృతి

నంద్యాల(అర్బన్): బిల్లలాపురం వీఆర్‌ఏ పుల్లయ్య (55) శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్న పుల్లయ్యకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం రెవెన్యూ శాఖ తరఫున రూ.25వేలు, వీఆర్‌ఏల సంఘం నుంచి రూ.10వేలు, రీసర్వే డీటీ నాగరాజు రూ.10వేలు, నంద్యాల తహసీల్దార్ వ్యక్తిగతంగా మరో రూ.5వేలు అందజేశారు.

ప్రవేశ పరీక్షకు 94 మంది హాజరు



ఉయ్యాలవాడ మోడల్‌స్కూల్‌లో పరీక్షలను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్, ఎంఈఓ

ఉయ్యాలవాడ : ఆరవ తరగతిలో ప్రవేశం కోసం స్థానిక మోడల్ స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన పరీక్షకు 94 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈఓ వీరప్రతాప్‌రెడ్డి తెలిపారు. అయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో 125 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. పరీక్షకు 31 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చెప్పారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి ఉన్నారు.

రుద్రవరం: మండలంలోని తువ్వపల్లె తిప్పమీదున్న ఏపీ మోడల్ పాఠశాలలో ఆదివారం ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు మాట్లాడుతూ పరీక్ష రాసేందుకు 152 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 123 మంది హాజరయ్యారని, పరీక్ష కేంద్రాన్ని ఎంఈఓలు కోటయ్య, లక్ష్మీ పరిశీలించారని చెప్పారు.

మూలపెద్దమ్మకు ప్రత్యేక పూజలు

దొర్నిపాడు : మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నె గ్రామంలో వెలసిన మూలపెద్దమ్మ అమ్మవారికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయమే అమ్మవారిని నూతన పట్టు వస్త్రాలతో అలంకరించి అభిషేకాలు, హారతులు పట్టారు. పలువురు భక్తులు అమ్మవారికి పండ్లు, చీరలు, పిండివంటలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

రుద్రవరం: మండలంలోని హరినగరం గ్రామానికి చెందిన వెంకటమ్మ నుంచి 40 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డి ఆదివారం తెలిపారు. కొంత కాలంగా ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం అక్రమంగా విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి దాడి చేయగా 40 మద్యం సీసాలు పట్టుబడ్డాయన్నారు. ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ చెప్పారు.

కేంద్ర బలగాల కవాతు



కోటపాడులో కవాతు చేస్తున్న బలగాలు

శిరివెళ్ల: ప్రశాంత ఎన్నికల కోసం శిరివెళ్ల పోలీస్ సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో కేంద్ర బలగాలు ఆదివారం కవాతు చేశాయి. సీఐ చంద్రబాబు మాట్లాడుతూ వెంకటాపురం, కోటపాడు, రుద్రవరం స్టేషన్ పరిధిలోని యర్రగుడిదిన్నెలో కవాతు నిర్వహించామన్నారు. ఆయా గ్రామాల్లో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలతో సమావేశాలు నిర్వహించి శాంతియుత ఎన్నికలకు సహకరించాలని కోరామన్నారు.

మతాన్ని రెచ్చగొట్టడమే బీజేపీ రాజకీయం

నంద్యాల(అర్బన్): మతాన్ని రెచ్చగొడుతూ దేశంలో బీజేపీ రాజకీయం చేస్తుందని, ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. బీజేపీకి మద్దతు పలుకుతున్న పార్టీకి ఓటు వేయొద్దని ప్రజలను కోరారు. పట్టణంలోని గాంధీచౌక్‌లో ఆదివారం రాత్రి జరిగిన బహిరంగ సభలో షర్మిల మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే లౌకిక రాజ్యాన్ని తెస్తుందన్నారు. రాష్ట్రానికి రాజధాని, ప్రత్యేక హోదా తేవడంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు విఫలమయ్యాయన్నారు. షర్మిల బహిరంగ సభ ముగించుకొని వెళ్తున్న సమయంలో కొందరు యువకులు జై జగన్ అంటూ నినాదాలు చేశారు. పార్టీ పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులు లక్ష్మీనరసింహయాదవ్, గోకుల్ కృష్ణారెడ్డి, సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

మోసాల బాబును నమ్మొద్దు

నంద్యాల(సిటీ): రాజకీయాల కోసం పూటకో రూటు, రోజుకో పార్టీతో అంటకాగుతున్న చంద్రబాబును నమ్మొద్దని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం స్థానిక 35వ వార్డులో వార్డు కౌన్సిలర్ బాషీద్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మోసాలకు పాల్పడే చంద్రబాబు మరోమారు ఎన్నికలు సమీపిస్తుండడంతో మీ వద్దకు వస్తున్నాడని, ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. అలవిగాని హామీలతో ప్రజలందరినీ మభ్యపెట్టే దిశగా ఆయన అనుచరవర్గం పర్యటిస్తుందన్నారు. గతంలో ఆయనను నమ్మి అధికారం కట్టబెడితే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచారన్నారు. ప్రజలంతా వివేకంతో తమకు మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపిస్తే మరింత సంక్షేమం, అభివృద్ధి సాధించుకోవచ్చన్నారు. పదవులు అనుభవించడానికి తప్ప ఫరూక్ ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని చెప్పారు. జగనన్న పాలనలో నంద్యాలను జిల్లాగా, మెడికల్ కళాశాల, మిర్చియార్డు, నాడు–నేడు ద్వారా పాఠశాలలు, ఆసుపత్రులు, అర్బన్ హెల్త్ సెంటర్లు, పార్కులు ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రంగాలలో ముందు వరసలో నిలిపామన్నారు. అదేవిధంగా సలీం నగర్ అభివృద్ధికి కృషి చేశామన్నారు. రూ.1.35కోట్లతో కనెక్టింగ్ బ్రిడ్జ్, సీసీ రోడ్లు, డ్రైన్లు, రూ.1.20కోట్లతో అర్బన్ హెల్త్ సెంటర్ ఇలా అన్నిరకాల వసతులను కల్పించామని వివరించారు. మరోమారు ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని, ఎమ్మెల్యేగా తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్ మాబున్నిసా, డాక్టర్ రవికృష్ణ, రాష్ట్ర డైరెక్టర్లు చంద్రశేఖర్, సునీతఅమృతరాజ్, శశికళరెడ్డి, ఎస్‌ఎండీ రఫీ, రత్నబాబు చౌదరి, నంద్యాల రెండవ పట్టణ అధ్యక్షుడు పున్నాశేషయ్య, జేసీఎస్ కన్వీనర్లు దాల్మిల్ అమీర్, సలాముల్లా, నాయకులు ఆదిల్, పైలట్ గౌస్, పెద్ద మౌలాలి, ఆర్టీసీ ఖాన్, దాదా, జావీద్, ఫారథుల్లా పాల్గొన్నారు.



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరుతున్న ఎమ్మెల్యే శిల్పా రవి

సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగనన్నే రావాలి..

గోస్పాడు: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాయపాడు, తేళ్లపురి, ఎస్.కూలూరు గ్రామాల్లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డితో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. సోషల్ మీడియా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ ఆర్థర్ సైమాన్, సర్పంచ్ యాసం రామేశ్వరమ్మ, నాయకులు రామసుబ్బారెడ్డి, పెద్ద వెంకటసుబ్బారెడ్డి, బొబ్బిటి దామోదర్ రెడ్డి, కూలూరు ప్రసాద్, ఆమిదేల నారాయణ, రాజారెడ్డి, సూర్యప్రకాష్ రెడ్డి, అన్నయ్య, లోకేష్, ప్రసాద్ పాల్గొన్నారు. కాగా రాయపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు యాసం శేఖర్‌రెడ్డి, మహేశ్వర రెడ్డి, జయరాంరెడ్డి ఎమ్మెల్యే శిల్పా రవి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.



ఫ్యాన్ గుర్తును చూపుతున్న శిల్పా రవి



శిరివెళ్లలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ వర్గీయులు

పేదల సంక్షేమానికి రూ.17.10 కోట్లు

శిరివెళ్ల: ఐదేళ్ల తమ ప్రభుత్వంలో బోయలకుంట్ల గ్రామంలో సంక్షేమ పథకాల ద్వారా రూ.17.10 కోట్లను గ్రామస్తులకు అందజేశామని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి తెలిపారు. ఆదివారం బోయలకుంట్లలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2014లో చంద్రబాబు నాయుడు 600 హామీలు ఇచ్చి ఆరు కూడా అమలు చేయలేదని విమర్శించారు. రుణమాఫీ పేరిట రైతన్నను దగా చేశారన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. సర్పంచు జింకల నాగన్న, ఉప సర్పంచు గిత్తల మదార్ వలి, సొసైటీ చైర్మన్ శివలింగం, నారాయణ, నాయకులు జబ్బారు, కాజీపీరా, సుబ్బయ్య, వెంకటన్న, ఇస్మాయిల్, బీరవోలు నన్నె, ఆదినారాయణరెడ్డి, ధనంజయరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక..

మండల కేంద్రం శిరివెళ్లకు చెందిన 257 టీడీపీ కుటుంబాలు ఆదివారం ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. 7వ వార్డు నూరాన్‌పేటకు చెందిన ఐరన్ మర్చంట్ బుగ్గాన్‌పల్లె యూసఫ్, అహమ్మద్ భాషా ఆధ్వర్యంలో 150 కుటుంబాలు, అదే వార్డులోని సంత మార్కెట్ పరిధిలోని అబ్దుల్ ఖాదర్, మదార్‌షా, బాకర్, వడ్డెమాన్ రాజశేఖర్, రాచర్ల రాజశేఖర్, రమణ, ముడిమేల నాగమ్మ ఆధ్వర్యంలో 52 కుటుంబాలు, 11వ వార్డులోని కటిక సెంటర్‌కు చెందిన గౌండా మాబాషా, మదార్‌వలి, జమాల్ ఆధ్వర్యంలో మరో 55 కుటుంబాలు పార్టీలో చేరాయి. జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్ నాయక్, ఎంపీపీ నాయక్ వసీం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బీ.అబ్దుల్ సలాం, సర్పంచు సాలమ్మ, ఉప సర్పంచు ఇంతియాజ్, ఇందూరి ప్రతాపరెడ్డి, సుబ్బసత్యనారాయణశ్రేష్ఠి, హఫీజ్, నాయకులు ముల్లా అన్వర్‌బాషా, దాదిరెడ్డి తిమ్మరాయుడు, చంద్ర, దొర్నిపాటి రఫీ, ముడిమేల నాగరాజు, పెద్దన్న పాల్గొన్నారు.



బోయలకుంట్లలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి

జగనన్న ప్రభుత్వంలో తగ్గిన పేదరికం

చాగలమర్రి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో 14 శాతం ఉన్న పేదరికం నేడు 4 శాతానికి తగ్గిందని జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నేలంపాడు, రాంపల్లె, చిన్న బోధనం, మద్దూరు, మల్లేవేముల గ్రామాలలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చర్యలు చేపట్టారన్నారు. పేదలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలను అమలు చేసి నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకే నగదు జమజేసి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కాంక్షించిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని ఇందుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పథకాల గురించి ప్రజలకు మరోసారి గుర్తు చేసి జగనన్న మేలును వివరించాలని సూచించారు. ఇంటింటికీ తిరిగి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, సర్పంచ్‌లు యామ నర్సమ్మ, గోవిందయ్య, ప్రతాప్‌రెడ్డి, ఈదుల సరోజమ్మ, మేకల రఘురామయ్య సింగిల్‌విండో అధ్యక్షుడు దస్తగిరి, ఎంపీటీసీలు బేబమ్మ, ఆశీర్వాదమ్మ, ప్రభావతమ్మ, సి.వెంకటరమణ, నేలంపాడు వెంకట్రామిరెడ్డి, నాగేశ్వరరావు, పగిడాల బాబు, మాబుషరీఫ్, తోపుల పుల్లయ్య, పుల్లారెడ్డి, బాలహుసేని, బాలకృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, ఓబులరెడ్డి, జమాల్‌వలి, మల్లారెడ్డి, స్వామిరెడ్డి, బాబుల్‌రెడ్డి, ఆవులపల్లె వెంకటరమణ పాల్గొన్నారు.



నేలంపాడులో మాట్లాడుతున్న గంగుల ప్రభాకర్‌రెడ్డి

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

గోస్పాడు: యాళ్లూరు గ్రామంలో టీడీపీకి చెందిన మంచాల కుటుంబం సభ్యులతో పాటు గ్రామానికి చెందిన మరికొందరు మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో ఆదివారం చేరారు. మంచాల రామకృష్ణా రెడ్డి, ఈదుల రామేశ్వర రెడ్డి, మంచాల శివానంద రెడ్డి, మంచాల మోహన్ రెడ్డి, రాజారెడ్డి, కైప రఘునాథ్ రెడ్డి, చాకలి మద్దిలేటి, ఫొటో శీను, గురెడ్డి,మంచాల దామోదర రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు మోహన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నంద్యాల టౌన్: పట్టణంలోని 12వ వార్డు బిలాల్ నగర్‌కు చెందిన టీడీపీ నాయకులు, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి కైపా గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పామోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో ఆదివారం చేరారు. మొత్తం 30 కుటుంబాలు పార్టీలో చేరగా మోహన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. షేక్‌షా, మాబాషా, కాజా, సద్దాం, మహావీర్, గోసియా, షావనా, తదితరులు పాల్గొన్నారు.


నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని 7వ వార్డుకు చెందిన టీడీపీ సీనియర్ నేత మస్తాన్‌బాబా ఆయన అనుచరులతో పాటు వంద కుటుంబాలు ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేశారు. మస్తాన్‌బాబా మాట్లాడుతూ కొన్నేళ్లుగా టీడీపీలో పనిచేస్తున్నా గుర్తింపు లభించలేదన్నారు. చివరకు పార్టీ కార్యక్రమాలకు కూడా పిలవడం లేదని, అవమానాలు జరిగే చోట ఉండటం కన్నా గౌరవం లభించే చోటు మేలని వైఎస్సార్‌సీపీలో చేరానని చెప్పారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీనాగిరెడ్డి, మాజీ ఏపీపీఎస్సీ మెంబర్ డాక్టర్ నౌమాన్, కౌన్సిలర్లు కలాం, సాదిక్, నబిరసూల్, రసూల్ ఆజాద్, జుబేర్, నబిరమాల్, సోహెల్, ఫారూక్, చాంద్‌బాషా ఉన్నారు.

జనసేన నుంచి..

నంద్యాల(సిటీ): ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి నివాసంలో ఆదివారం 250 మంది జనసేన శ్రేణులు వైఎస్సార్సీపీ నాయకుడు ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే శిల్పా రవి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాలలో అభివృద్ధి సంక్షేమం చూసి యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరారన్నారు. చిన్న, మధు, ప్రవీణ్, సాయి, బోస్, శివ, మల్లి, మాధవ్, కిరణ్ తదితరులున్నారు.



శిల్పా మోహన్‌రెడ్డి, పీపీ నాగిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన యాళ్లూరుకు చెందిన టీడీపీ నాయకులు



ఎమ్మెల్యే శిల్పా రవి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన పార్టీ నాయకులు



శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన 12 వార్డు టీడీపీ శ్రేణులు



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ సీనియర్ నాయకుడు మస్తాన్‌బాబా

సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించండి

రుద్రవరం: ఐదేళ్లుగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా మేలు చేకూర్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి సతీమణి గంగుల సారికారెడ్డి ఓటర్లను కోరారు. మండలంలోని పెద్దకంబలూరు, పందిర్లపల్లె,గోనంపల్లె గ్రామాల్లో ఆదివారం వారు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి,ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రతిపక్షాల మోసపూరిత మాటలు నమ్మొద్దని, అధికారంలోకి వచ్చేందుకు ఎన్నో హామీలు ఇస్తారని అధికారంలోకి వచ్చాక వాటిని పట్టించుకోరనేది మనందరికీ తెలిసిందేనన్నారు. నాయకులు ఎర్రం నర్సిరెడ్డి, రఘురెడ్డి, రవిరెడ్డి, మదార్ సాహెబ్, డేగాని వెంకటేష్, బాలీశ్వరెడ్డి, వినోద్ రెడ్డి, సుధాకర్, గోపిరెడ్డి పుల్లారెడ్డి, సుదర్శన్‌రెడ్డి,మధు ఉన్నారు.



పెద్దకంబలూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గంగుల మనోహర్‌రెడ్డి, గంగుల సారిక

మంచి చేసిన జగనన్నను మరోసారి గెలిపిద్దాం



ఫ్యాన్ గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థిస్తున్న అవంతికారెడ్డి

దొర్నిపాడు: ఐదేళ్లలో ప్రతి ఇంటికీ మేలు చేసిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని గంగుల అవంతికారెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని చాకరాజువేముల గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ టీడీపీకి కేవలం ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తుకు వస్తారని, ఆ పార్టీ ఏం చేసిందని ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. మే 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డికి, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ మండల వైస్ ప్రెసిడెంట్ కాకర్ల వెంకట మోహన్‌నాయుడు, సొసైటీ డైరెక్టర్ భూమా చెంచిరెడ్డి, ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ శకుంతల ఎంపీటీసీ షాజహాన్, బోయిన సుబ్బయ్య, వాసుడు, భూమా శ్రీనివాసరెడ్డి, పుల్లారెడ్డి, మైనుద్దీన్, మాబాషా, పీసు బాషు, పీరు, తులసీనాయుడు, విజయసింహచౌదరి, విజయప్ప, శేషునాయుడు, జింకోళ్ల ప్రసన్న, మాదిగ కేశాలు, బ్రహ్మం, ఆటో ఓబులేసు, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

దొర్నిపాడు: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రూరల్ సీఐ హనుమంతునాయక్ కోరారు. ఆదివారం మండలంలోని చాకరాజువేముల గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో ముందస్తు చర్యగా స్థానికులకు ఎన్నికలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎవరి ఓటు వారు ఆందోళన చెందకుండా నిర్భయంగా వేసుకోవాలని సూచించారు. ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్‌ఐ సురేష్ ఉన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ హనుమంత్ నాయక్

చెరువులో అక్రమ తవ్వకాలు

రుద్రవరం: మండలంలోని బి.నాగిరెడ్డిపల్లె సమీపంలోని పేరూరు చెరువులో టీడీపీ వర్గీయులు అర్ధరాత్రి అక్రమ తవ్వకాలు చేపట్టారు. మట్టి తరలించేందుకు జేసీబీతో చెరువు కట్టను తెగ్గొట్టి వాహనాల రాకపోకలకు సులభతరం చేసుకున్నారు. సారవంతమైన మట్టి కావడంతో పాటు ఇటుకల బట్టీలకు విక్రయించేందుకు ఆ పార్టీ వారు మట్టిపై కన్నేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి జేసీబీ, 10 ట్రాక్టర్లతో తరలిస్తుండగా వీరికి ఓ ప్రభుత్వోద్యోగి దగ్గరుండి సహకరించాడు. విషయం తెలుసుకున్న రుద్రవరం పోలీసులు దాడులు చేసి జేసీబీ, ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. జేసీబీ పట్టుబడిందని, ఉదయం విచారించి మిగిలిన వాహనాలు, నిందితులపై కేసు నమోదు చేస్తామని తెలిపారు.



నాగిరెడ్డిపల్లె సమీపంలోని పేరూరు చెరువు కట్టను జేసీబీతో తెగ్గొడుతున్న దృశ్యం

పల్లె ప్రగతికి బాటలు

- దశాబ్దాల ఇబ్బందులకు పరిష్కారం
- ప్రజలకు తీరిన ప్రయాణ కష్టాలు

దొర్నిపాడు: రహదారులను అభివృద్ధికి చిహ్నాలుగా పేర్కొంటారు. కానీ..ఐదేళ్ల క్రితం వరకు పల్లెలదారులు శిథిలమై ప్రయాణం నరక ప్రాయంగా ఉండేది. చిన్న జబ్బు చేసినా పట్టణాలకు వెళ్లడానికి, ధ్రువ పత్రాల కోసం మండల కేంద్రానికి వెళ్లడాని, ఇక ఎరువులు, విత్తనాలు, మందులు తదితర వాటి కోసం అన్నదాతలు నిత్యం శిథిలమైన దారుల్లో వెళ్లడానికి నానా అగచాట్లు పడ్డారు. దశాబ్దాలుగా అవస్థలు పడుతున్నా నాటి ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదు. ప్రస్తుతం ప్రతి గ్రామానికి నూతన బీరోడ్లు, రయ్ మంటూ సాగే ప్రయాణం. కుదుపులు లేకుండా వెళ్తుండటంతో తమకు ప్రయాణ కష్టాలు తప్పాయంటున్నారు గ్రామీణులు.

మండలంలో నూతనంగా నిర్మించిన రోడ్లు..

➡ దొర్నిపాడు శివారులోని కేసీ కెనాల్ నుంచి అమ్మిరెడ్డినగరం మీదుగా అర్జునాపురం వరకు 3.60 కిలోమీటర్ల మేర రూ.కోటితో నూతన రోడ్డు నిర్మించారు. గత ఎన్నికలకు ముందు మాజీ మంత్రి అఖిలప్రియ ఉన్న రోడ్డును తొలగించి వదిలేశారు. దీంతో ప్రజల ఇబ్బందులను గమనించిన ప్రజా ప్రభుత్వం నూతన రోడ్డును వేసింది.

➡ కొండాపురం నుంచి పేరాయిపల్లె మెట్టవరకు 3.50 కిలోమీటర్ల మేర రూ.95లక్షలతో బీటీ రోడ్డును వేశారు. గతంలో ఇక్కడ కేవలం కంకరరోడ్డు ఉండేది. ఈ దారి ఏర్పాటుతో మండల ప్రజలు జాతీయ రహదారి మీదుగా నంద్యాలకు వెళ్లేందుకు సులభంగా మారింది.

➡ మండల కేంద్రం దొర్నిపాడు నుంచి వెంకటేశ్వరనగరానికి 4కిలోమీటర్ల మేర రూ.2కోట్లతో నూతన రహదారి నిర్మించారు. గతంలో గ్రామానికి రహదారి లేకపోవడంతో గ్రామస్తులు కేసీకెనాల్ గట్టుపై రాకపోకలు సాగించేవారు.

➡ దొర్నిపాడు, కొండాపురం, భాగ్యనగరం ప్రధాన రహదారి ఏటా గుంతలు పడుతుండేది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పేవి కాదు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చకా రెండు కిలోమీటర్లు మేర రూ.4 కోట్లతో డబుల్‌లైన్ సీసీరోడ్డు నిర్మాంచారు.

➡ కోవెలకుంట్ల మండలం కంపమల్ల మెట్ట నుంచి డబ్ల్యూ.గోవిందిన్నె వరకు 6.60 కి.మీ. రూ.1.75 కోట్లతో రోడ్డు నిర్మించారు. ఈ రహదారి నిర్మాణంతో స్థానికుల రాకపోకలతో పాటు పొలాలకు వెళ్లేందుకు రైతులకు ఎంతో ఉపయోగంగా మారింది.

➡ చాకరాజువేమల నుంచి డబ్ల్యూ గోవిందిన్నె వరకు 4 కి.మీ. పొడవునా రూ.4 కోట్లతో బీటీ రోడ్డును నిర్మించారు. దీంతో గ్రామస్తులు రాకపోకలు, రైతులు, పెద్దమ్మను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు అవస్థలు తప్పాయి.

➡ దొర్నిపాడు నుంచి బుర్రారెడ్డిపల్లె, చాకరాజువేముల మీదుగా డబ్ల్యూ కొత్తపల్లె వరకు 7.50 కి.మీ. రూ.3 కోట్లతో రహదారి నిర్మించారు. మాజీ మంత్రి అఖిలప్రియ సొంతూరికి కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దారివేయడం గమనార్హం.



నూతనంగా రూపుదిద్దుకున్న దొర్నిపాడు-అర్జునాపురం రోడ్డు



కొండాపురం నుంచి పేరాయిపల్లె రహదారి



దొర్నిపాడు నుంచి వెంకటేశ్వరనగరం దారి



దొర్నిపాడు-భాగ్యనగరం ప్రధాన రహదారిలో సీసీ రోడ్డు నిర్మాణం



కంపమల్ల మెట్ట నుంచి డబ్ల్యూ గోవిందిన్నె రోడ్డు



చాకరాజువేముల నుంచి డబ్ల్యూ గోవిందిన్నె రహదారి



దొర్నిపాడు నుంచి డబ్ల్యూ కొత్తపల్లె రోడ్డు